# తగ్గుతున్న మహిళా ఉద్యోగులు

**• కేంద్ర మంత్రి దత్తాత్రేయ**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : మహిళల ఉద్యోగ అవకాశాలు పెంచడంతో పాటు, ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాల సందర్భంగా కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో దత్తాత్రేయ ఈ విషయం చెప్పారు. ఇతర దేశాల్లో మహిళా ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంటే భారత్ లో మాత్రం తగ్గిపోతోందని



మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

**జిడిపికి ఊతం**

మహిళల ఉద్యోగ అవకాశాలు పెంచడం ద్వారా భారత జిడిపి 27 శాతం వరకు పెంచుకునే అవకాశం ఉందని రౌండ్ టేబుల్ సమావేశంలో కీలక ఉపన్యాసం చేసిన 'ఫ్యూచరిస్టిక్ సిటీస్' ప్రెసిడెంట్ కరుణా గోపాల్ అన్నారు. అనేక వర్ధమాన దేశాలతో పోల్చినా మన దేశ మహిళల్లో ఉద్యోగాలు చేసే వారి శాతం తక్కువగా ఉందన్నారు. సంపన్న దేశాల్లో మహిళలు ఎక్కువగా మేనేజ్‌మెంట్ పోస్టుల్లో పని చేస్తుంటే భారత్ లో మాత్రం ఎక్కువ మంది క్లరికల్ కేడర్‌లోనే పని చేస్తున్నట్టు చెప్పారు. ఉద్యోగాలు చేసే మహిళల కుటుంబ సభ్యుల జీవన ప్రమాణాలూ మెరుగ్గా ఉంటాయన్నారు. సరైన శిక్షణ, రవాణా సౌకర్యాలు లేకపోవడం వలన కొన్ని రంగాల ఉద్యోగాల్లో మహిళలు ఎక్కువగా చేరలేకపోతున్నట్టు తెలిపారు.